S.C.R. సర్వోన్నత న్యాయస్థానాల నివేదికలు 131

**వుంతకల్ యల్పి చెనబసవన గౌడ్**

**Vs.**

**రావు బహదూర్ వై. మహాబలేశ్వరప్ప మరియుఇంకొకరు**

1954
ఏప్రిల్, 15.

**[బిజన్ కుమార్ ముఖర్జియా, వివియన్ బోస్, ఘులామ్ హాసన్ మరియు టి.ఎల్.వేంకటరామ అయ్యర్, న్యాయమూర్తులు]**

సహాభాగస్తులు – ఉమ్మడి ఆస్తి – ఒక సహ భాగస్తుడు మరొక సహ భాగస్తునికి వ్యతిరేకంగా – ప్రతికూల స్వాధీనము – తొలగింపు – దానికి వర్తించు సూత్రములు

తొలగింపుకు ఫలితంగా సహ భాగస్థుని స్వాధీనలు , ఇతర సహ భాగస్వామికి ప్రతికూల మారుతుందని ఒకసారి చెప్పబడింది, స్వాధీనం కోల్పోయిన సహ భాగస్వామి యొక్క తన ఉమ్మడి – టైటిల్, కేవల ప్రకటన , ప్రతికూల స్వాధీనం యొక్క కొనసాగుటను అడ్డుకోరు. అతను వాస్తవంగాను మరియు ప్రభావంతంగా తన సహ – భాగస్వామి యొక్క ప్రత్యేక స్వాధీనతను తన ఆస్తిలో తన పున: ప్రవేశం ద్వారా విడగొట్టాలి తను చెయడానికి వీలైనంతగా స్వాధీనం తిరిగి పొందాలి. ప్రత్యేక స్వాధీనంలోవున్న సహ – భాగస్వామి , తన సహ – భాగస్వామి యొక్క టైటిల్ ను ఒప్పుకుంటే లేక తన యొక్క మరియు ఆస్తి పై ప్రత్యేక స్వాధీనమును కొనసాగించక పోతే కాలగనునాన్ని తనిఖీ చేయాలి. తొలగింపు ఫలితంగా , మరొక సహ – భాగస్వామిచే , తన స్వాధీనం కోల్పోవడానికి తనంతట తానే అనుభవించిన ఆస్తిని తన యొక్క మరియు తన సహ – భాగస్వామి యొక్క ఉమ్మడి ఆస్తిగా పరిగణించడానికి తన ఉద్దేశ్యాన్ని తర్వాత చూపినా సహ – భాగస్వామి యొక్క ప్రతికూల స్వాధీనమును నిరోధించలేరు.

సివిల్ అప్పీల్ అధికార పరిధి: సివిల్ అప్పీల్ నం.89/1953.

బళ్ళారి జిల్లా జడ్జి ఒరిజినల్ సూట్ నెం.17/1944 లో 23 , జూలై 1945 న తీర్పు మరియు డిక్రీ నుండి వెలువడిన, మద్రాస్ హై కోర్టు యొక్క 28, మార్చి, 1949 నాటి అప్పీలు నెం.654/1945 లోని తీర్పు మరియు డిక్రీల నుండి అప్పీలు.

కె.ఎస్. కృష్ణస్వామి అయ్యంగార్ ( అయినతోపాటు కె.ఆర్. చౌదరి, డి. గుండు రావు , ఏ.రామారావు మరియు రాజిందర్ నారాయణ్): అప్పీలుదారులకు

బి.సోమయ్య (ఎమ్.వి.గణపతి మరియు గణపత్ రాయ్, అతనితో) మొదటి ప్రతివాది కొరకు.

15, ఏప్రిల్ 1954 కోర్టు తీర్పును వెలువరించినది:

ముఖర్జీయా , జె – మాముందు అప్పీలుదారుడైన , మొదటి ప్రతివాదితో విభజన తర్వాత , దావా షెడ్యూల్ లో వర్ణించబడిన భూమిలో సగభాగం వాటాపై తన హక్కు (టైటిల్) నిరూపణ మరియు తిరిగి స్వాధీనం పొందడానికి , ప్రతివాదిచే ప్రారంభించబడిన , బళ్లారి జిల్లా జడ్జి కోర్టులోని ఒరిజినల్ సూట్ నెం.17/1984 నుండి ప్రస్తుత అప్పీలు వెలువడింది. తనయొక్క తీర్పుద్వారా విచారణ జడ్జి 23 , జులై , 1945 న దావాను కొట్టివేశారు. ఈ నిర్ణయమునకు వ్యతిరేకంగా , వాది యొక్క అప్పీలు , మద్రాస్ హైకోర్టు , ద్విసభ్య ధర్మాసనం , 28 మార్చి , 1949 తీర్పు ద్వారా అప్పీలుకు అనుకూలంగా అనుమతించబడింది మరియు విచారణ కోర్టు తీర్పును వ్యతిరేకించింది. సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్లు , 109 మరియు 110 తో చదువబడు రాజ్యాంగము ఆర్టికల్ 133 కింద హైకోర్టు మంజూరు చేసిన ధృవపత్రం బలిమిపై , ప్రస్తుతం , మొదటి ప్రతివాది , ఈ కోర్టుకు అప్పీలుపై వచ్చినారు.

మాముందు లేవనెత్తబడిన వాదనల మదింపుకు , ముఖ్య వాస్తవాల సంగ్రహానికి పునఃప్రారంభం ఇవ్వడం అవసరం కావచ్చును. 9 ఏకరాలకన్నా కొంచెం ఎక్కువ విస్తీర్ణంగల దావాలోని భూమి , 1918 కి కొంతకాలం ముందు చనిపోయిన బసప్ప అనువాని ఆస్తి , మరియు మిగిలిన ముగ్గురు కుమార్తెలు , అంటే పరమ్మ , పొంపమ్మ మరియు హంపమ్మ. 1918 మరియు 1919 సంవత్సరాలలో వరుసగా రెండు రెండు రిజిస్టర్ చేయబడిన దస్తావేజులు ఎక్జిబిట్ పి.2 మరియు పి.3 సాక్షులుగా వున్నవాటిద్వారా , తక్షణ వారసునితో చేసుకున్న పరిష్కారములో ముగ్గురు సోదరీమణులు 15 నుండి 16 ఎకరాల మెట్ట భూమిని పూర్తి హక్కులతో పొందారు. తర్వాత హంపమ్మ ఈ భూమిలోని తన మూడవ వంతు తీసేసుకున్నది మరియు ఈ వివాదములో ఇక ఏ మాత్రము ఆమెకు సంబంధము లేదు. పరమ్మ మరియు పొంపమ్మ మిగిలిన ఆస్తి లోని 2/3 వ వంతు అనుభవిస్తున్నారు మరియు 2/3 వాటా లోని 9 ఎకరాల 49 సెంట్ల మెట్ట భూమి , ప్రస్తుత దావా విషయాంశంలో పొంపమ్మ , నాగనగౌడ్ అనునతనిని పెళ్లాడింది మరియు , సిద్ధలింగన మరియు

చెనబసవన అను ఇద్దరు కొడుకులనుకన్న తర్వాత 1923 లో ఆమె చనిపోయినది. పైన పేర్కొన్న భూములపై ఆమె వాటా , ఈ ఇద్దరు కొడుకులకు సంక్రమిస్తుందనుటలో వివాదం లేదు. పొంపమ్మ చనిపోయిన తర్వాత, నాగన్న మళ్లీ వివాహం చేసుకున్నారు మరియు అతని రెండవ భార్యతో కలిసి తన పూర్వీకుల గ్రామంలో వుంటున్నాడు. పొంపమ్మ యొక్క ఇద్దరు పసిపిల్లలు వారిని స్వంత బిడ్డలుగా పెంచుతున్న వారి తల్లి యొక్క సోదరితో కలిసి కాంప్లీ గ్రామంలో ఉండిపోయారు. 22 , జూన్, 1923 ఓ, ఆమె సోదరి ఇద్దరు కొడుకుల పక్షంలో , పరమ్మ దానపత్రాన్ని అమలుపర్చినది , దాని ద్వారా దావా ఆస్తీలోని తన స్వంత వాటాను వారికి దానపత్రముగా ఇచ్చినది. దీని ఫలితంగా , వారి తల్లి మరియు వారి తల్లి సోదరి పరమ్మలు సంయుక్తంగా కలిగియున్న మొత్తం 9 ఎకరాల 49 సెంట్ల భూమిని పొంపమ్మ ఇద్దరు కుమారులు పూర్తిగా పొందారు. దానపత్రం ఇచ్చిన కొద్ది కాలం తర్వాత , పొంపమ్మ పెద్ద కొడుకు సిద్ద లింగన్న , 1929 సంవత్సరంలో చనిపోయాడు మరియు హిందూ వారసత్వ చట్టం ప్రకారం వివాదాస్పద ఆస్తిలో అతని సగం వాటా అతని తండ్రి నాగన్నకు దక్కిందనేది వాది కేసు. కానీ, దావా లో మొదటి ప్రతివాదియైన చెనబసవన్న చిన్న కొడుకు తరపున భూమి మొత్తంగా పరమ్మ స్వాధీనం కొనసాగించిందని అంగీకరించబడింది. 25 , ఆగస్టు , 1946 తేదీన ఎగ్జిబిట్ –డి–1 మరియు దాని ప్రతిద్వంది ఎగ్జిబిట్ –డి–2 కౌలు పత్రము , ఒకవైపున పరమ్మ మరియు మరో వైపు పసిబిడ్డ చెనబసవకు తండ్రి మరియు సంరక్షకునిగా నాగన్నల మధ్య అమలు చేయబడింది. దీని ద్వారా అతని తండ్రి ప్రాతినిధ్యం వహిస్తున్న మొత్తం ఆస్తిని పరమ్మకు 12 సంవత్సరాల కాలం , సంవత్సరానికి రూ.500/– అద్దెగా కౌలు మంజూరు చేయాలని భావించాడు. అద్దె రసీదులుగా గుర్తుగా, నాగన్న , పరమ్మను పంపిన రెండు అద్దె రసీదులు ఈ కేసులో రుజువు చేయబడ్డాయి. వరుసగా ఎగ్జిబిట్లు డి–4 మరియు డి–1 లు 1927 మరియు 1932 సంవత్సరాలకు చెందినది.

పైన పేర్కొన్న కౌలు ఆధారంగా పరమ్మ నుండి అద్దె రూ. 500/– పొందడానికి , పసివాడైన కొడుకు చెనబసవన , సంరక్షకునిగా హోస్పెట మున్సిఫ్ కోర్టులో , 1934 లో నాగన దావా వేసినట్లు కన్పిస్తుంది. దావా ఏకపక్షంగా డిక్రీ ఇవ్వబడింది , మరియు 14–11–1934 తేదీన నాగనచే అమలు చేయబడిన పత్రము ఎక్జిబిట్ డి–3 ద్వారా డిక్రీ అమలు చేయబడింది , అందులో , మైనరుకొరకు భూములు కొనుగోలు చేయుటకు పరమ్మ చాలా సొమ్ము అప్పు చేసినట్లు , మరియు లీజు రీత్యా చెల్లించవల్సిన అన్నీ భవిష్యత్తు అద్దెలు మొత్తం చెల్లించినట్లుగా కూడా పరిగణించబడునని పత్రములోన ప్రస్తుతించబడినది. ఇదే సమయంలో నాగన ఆర్థిక విషయాల్లో పాలుపంచుకోవడం సాక్ష్యంగా వుంది మరియు 27–08–1935న , వివాదాస్పద భూమిలో సగం వాటాకు సంబంధించి

షరతులతో కూడిన అమ్మకం ద్వారా తనఖా పత్రాన్ని ప్రతివాది నెం.2 రూ. 3 ,000/- అడ్వాన్సుగా పొందడానికి, అమలుపర్చెను. తనకొడుకు సిద్దలింగా చనిపోయాక సంక్రమించిన, తనఖా పెట్టిన వ్యక్తి భూమిలో అర్ధభాగం వాటా హామీగా ఉంచబడిందనియు అది తన స్వాధీనంలో వుందని పత్రంలో ఉదహరించబడింది. 16, జులై, 1936 న, నాగన తనఖాగా పెట్టిన ఆస్తిని, విక్రయ దస్తావేజు (ఎక్షిబిట్ పి.6) ద్వారా , తనఖా క్రింద బాకీగా వున్న అసలు రూ.3 ,000/- మొత్తాలను తనఖాదారునికే అమ్మివేసెను. అప్పటి నుండి , కొనుగోలుదారుడు , ఆస్తి స్వాధీనం చేసుకోలేదు మరియు చేసుకోలేకపోయినట్లు అంగీకరించబడింది మరియు 2 , మే , 1944 న ఎగ్జిబిట్ పి.1 ద్వారా అతను ఆస్తిని వాదికి విక్రయించెను. 18 , జులై , 1944 న వాది , చెనబసవనపై ప్రతివాది నెం.1 గా ప్రస్తుత దావాను, వివాదాస్పద ఆస్తిలో గుర్తించబడిన ఇప్పుడే పేర్కొన్నదానితో విభజన తర్వాత సగం వాటాను పొందడానికి, తీసుకువచ్చారు , పైన పేర్కొన్న కొనుగోలు మరియు దావాలో తన స్వంత విక్రయదారుడు రెండవ ప్రతివాదిగా దావాలో చేర్చబడినాడు.

మొదటి ప్రతివాదిచే దావా ఎదుర్కోబడింది మరియు వ్రాతపూర్వక వాంగ్మూలంలో ఆయన అనేక అభ్యర్ధనలు పేర్కొన్నారు. ముందుకు తెచ్చిన ప్రతివాదము స్వభావరీత్యా రెండు రెట్లు మొదటి ప్రతివాది మరియు అతని చనిపోయిన సోదరుడు సిద్దలింగన్న పక్షంలో ఎరమ్మ ద్వారా అమలుపర్చబడిన దానపత్రము ప్రకారం జీవిత కాల హక్కులతో దాన గ్రహీతలు (డోనీ) ఉమ్మడి కౌలుదారులయ్యారని, ప్రధాన వాదన. తత్ఫలితంగా సిద్ధలింగయ్య మరణంలో అతని స్వప్రయోజనం ప్రతివాది నెం.1 నుండి సంక్రమిస్తుందని మరియు తన తండ్రి నుండి కాదు. లేవనెత్తబడిన మరొక ప్రధాన ప్రతివాదం, ఆస్తి స్వాధీనములో ఎన్నడూ లేనందున వాడియొక్క దావా నిషేధింపబడుతుందని మరియు ప్రతికూల స్వాధీనం ద్వారా మొదటి ప్రతివాది నుంచి హక్కు కల్గియున్నాడు. దావాను విచారించిన జిల్లా జడ్జి , ఈ రెండు అంశాలను వాదికి వ్యతిరేకంగా నిర్ణయించారు. తన కొడుక్కి వారసునిగా, పరమ్మ అమలు చేసిన దానపత్రము నాగనకు ఎటువంటి హక్కును అందించలేదని మరియు అటువంటి హక్కులేమైనవుంటే , లీజు దస్తావేజు ద్వారా నాగనచే ప్రత్యేకించి తిరస్కరించబడినవి. దావా వేసిన తేదీ నుండి 12 సంవత్సరములలోపల అతని యొక్క లేక అతని పూర్వీకుల స్వాధీనతలో లేనందువలన వాది యొక్క దావా విఫలమవ్వవాల్సిందేనని కూడా చెప్పబడింది. నిజానికి వాది , సహ కౌలుదారునికి అన్యాక్రాంత ఆస్తిని పొందిన వ్యక్తి , కానీ ఒక సహ యజమాని ఇతరుల తరపున కల్గి వుండాలని భావించే సాధారణ నియమము , ప్రస్తుత కేసుకు వర్తించదు, ఎందుకంటే సహ యజమానిగా నాగన తన హక్కులను తిరస్కరించాడు మరియు తను

ఎవరి ప్రత్యేకమైన భూమిపై హక్కును ఖచ్చితంగా అంగీకరించెను. అట్టి , తన పసి కుమారుడు చెన్నబసవన తరపున మాత్రమే వ్యవహరించాలని ఉద్దేశించెను. నివేదనలు (ఫైన్డింగ్స్) దృష్ట్యా విచారణ జడ్జి వాది కేసును కొట్టివేసెను.

దీంతో , ఈ తీర్పుపై వాది మద్రాసు హైకోర్టుకు అప్పీలుపై వెళ్ళేను మరియు రాజమన్నర్ , సి.జె. మరియు బాలకృష్ణ అయ్యర్ , జె. ల యొక్క ద్విసభ్య ధర్మాసనం ఈ అప్పీలును విన్నది. విచారణ కోర్టుతో విభేదిస్తూ , పొంపమ్మ యొక్క ఇద్దరు కుమారులు వారి వాటాలను వారి తల్లి ఆస్తి నుండి తీసుకున్నారు, అది వారికి వారసత్వంగా సంక్రమించింది , అంతేకాకుండా పరమ్మ వారిపక్షాన అమలుచేసిన దానపత్రము క్రింద పొందినది. ఆస్తిలో (కామన్) సాధారణ కౌలుదారులుగా మరియు ఉమ్మడి కౌలుదారులుగాకాదు , తత్ఫలితంగా , సిద్దలింగన చనిపోయాక అతని స్వప్రయోజనం అతని తండ్రి నాగనకు చెందినది మరియు , అతని సోదరుడైన మొదటి ప్రతివాదిపట్ల కాదని పేర్కొనెను. తన చర్యలు మరియు ప్రవర్తన ద్వారా , కౌలు దస్తావేజు అమలు సంబంధించి నాగన , తనను తను మినహాయించుకుంటూ, చెనబసవన తరపున మాత్రమే ఆస్తిని నిర్వహించాలను ఉద్దేశాన్ని ప్రదర్శించినప్పటికీ, ప్రతివాది నెం.2 పక్షంలో తనఖా పత్రము అమలు చేయుటద్వారా , దావా ఆస్తిలో, సహ భాగస్తునిగా సగం వాటాపై తన హక్కును నిర్ధారించినప్పుడు , అతని ఉద్దేశ్యం 1935 దాటి కొనసాగలేదని, మరో ప్రశ్న పై హైకోర్టు పేర్కొన్నది. ఈ పరిస్థితులలో మొదటి ప్రతివాది ప్రతికూల స్వాధీనము ద్వారా హక్కును పొందలేదని మరియు విజయం పొందడానికి వాది అర్హుడని పేర్కొనబడింది ప్రస్తుతం మొదటి ప్రతివాది అప్పీలుపై ఈ కోర్టుకు వచ్చెను.

అప్పీలును బలపరుస్తూ హాజరైన మిస్టర్ అయ్యంగార్ క్రింది కోర్టులో తన క్లయింటు తరపున లేవనెత్తిన ఇద్దరు సోదరులు ఉమ్మడి కౌలుదారులు ఆస్తిని తీసుకున్నారనే మరియు సాధారణ కౌలుదారులు కాదను , సిద్ధ లింగన చనిపోయాక అతని స్వప్రయోజనం అతని సోదరుడు మొదటి ప్రతివాదికి చెందిందను వాదనను కాదను వాదనను మాముందు ప్రస్తావించలేదు. అందువలన , సిద్దలింగన పోయిన తర్వాత , నాగన అతని పసివాడైన కొడుకు చెనబసవనతోపాటు వివాదాస్పద ఆస్తికి సహ భాగస్తుడయ్యాడని మనం భావించాలి. నాగన నుండి తన హక్కును పొందాలని వాది ఉద్దేశించినందున, మొదటి ప్రతివాదితో సహ , భాగస్తునిగా అతని హక్కును రుజువు చేసుకోవాల్సియుంటుందని అతనికి చెప్పాలి , స్థితి ఇలా వుండగా , న్యాయాంశ పురోభావన ఏమైనా వుంటుందంటే, అసలు స్వాధీన తొలగింపు (ఊస్ట్) రుజువు చేయబడితేగాని , వాదియొక్క క్లెయిములకు జోడించడానికి మొదటి ప్రతివాదికి అతను ఆస్తిని తన సహ యజమానికి చట్టబద్ధమైన

కాలానికి ప్రతికూలంగా కలిగి ఉన్నాడని నిరూపించాల్సిన బాధ్యత ఉంది. ప్రస్తుత కేసులో విచిత్రము ఏమంటే, ఆస్తి యొక్క ఉమ్మడి యజమానులు తండ్రి మరియు అతని పసి కుమారుడు , వీరిలో తండ్రి స్వయంగా సంరక్షకుడు మరియు పసిబాలుడు సంరక్షకుని ద్వారా తప్ప చట్టంలో పనిచేయలేరు.

పసివాని తరపున పరమ్మ నిర్వహణకు వదిలిపెట్టిన ఆస్తిలోని లాభాల్లో తండ్రి పాలుపంచుకోలేదన్న వాస్తవం , తనంతట తాను , కొడుకు స్వాధీనమును తండ్రికి ప్రతికూలంగా మారలేదని అప్పీలుదారుని తరపున అంగీకరించబడింది. కానీ , 1926 లీజు దస్తావేజుకు సంబంధించి, తండ్రి యొక్క చర్యలు మరియు ప్రవర్తన మరియు దానిపరంగా రసీదులు మంజూరు చేయడంవంటివి, ఆస్తీలోని లాభాలు అనుభవించడంలో కేవలం పాలుపంచుకోకపోవడంకంటే నిస్సందేహంగా ఏదోవున్నట్లు సూచిస్తున్నది లేక , ఆపరంగా , పసివాని తరపున ప్రత్యేకించి పరమ్మ అమ్మడాన్ని అభ్యంతరపెట్టకపోవడము పసివాని తరపున కౌలు మంజూరు చేయడంలో , తండ్రి ఆస్తిపై తన కొడుకు యొక్క ప్రత్యేక హక్కును ఖచ్చితంగా నొక్కి పేర్కొన్నాడు మరియు సూచన ద్వారా దానికి సహయజమానిగా తన స్వంత హక్కును నిరాకరించారు. చట్టంలో కౌలుదారుని స్వాధీనము కౌలు దాత స్వాధీనము మరియు 1926 నుండి కౌలుదారుగా పరమ్మ ఆస్తి స్వాధీనము , కౌలు-దస్తావేజు షరతులకు లోబడి , మెదలుపెట్టినపుడు , తండ్రి నాగన మినహాయించి చట్టంలో అమె యొక్క స్వాధీనము పసివాని స్వాధీనము మాత్రమే. అట్టి మినహాయింపుకు నాగన సమ్మతించిన వాస్తవం అప్రధానము. కొన్ని పరిస్థితులలో చట్టంలో , అసలు యజమాని సమ్మతితో , ప్రతికూల స్వాధీనముండవచ్చును. ఈ నియమం యొక్క సాధారణ వివరణ , చట్టపరంగా ఒక ఆస్తి యజమాని అవసరమైన న్యాయపరమైన లాంఛనములు లేకుండా , దానిని వేరొకరికి బదిలీ చేసిన కేసుల తరగతిద్వారా అందించబడుతుంది మరియు బదిలీ చేయబడిన వ్యక్తి బదిలీద్వారా దాని చట్టపరమైన హక్కు పొందనప్పటికీ , బదిలీ చేయు వ్యక్తి అనుమతిపై , అతను స్వాధీనంపొందినా , అటువంటి స్వాధీనం, యజమానికి ప్రతికూల స్వాధీనమౌతుంది మరియు చట్టబద్ధమైన వ్యవధిలో కొనసాగితే అతనికి హక్కు ఏర్పడుతుంది.

1926 లో కౌలు దస్తావేజును అమలుచేసినప్పుడు , తన మృతిచెందిన కొడుకు వారసునిగా , నాగనకు అతనికిగల హక్కులు తెలియవను కేసులోని సాక్ష్యములపై మేము సంతృప్తి చెందలేదు. అతనికి తెలియదని అనుకున్నా , పూర్తి ఎరుకతో పసివాని ప్రత్యేక స్వాధీనం , వినియోగించెను మరియు, తన కొడుకు హక్కును బహిరంగంగా తెలిపిన తండ్రి అనుమతితో , అటువంటి స్వాధీనం , తండ్రికి ప్రతికూలముగా ఉండదు. కౌలు అమలుచేసిన తేదీనుండి , మైనర్ యొక్క స్వాధీనం

ప్రతికూలమైనదిగా పరిగణించబడవచ్చునని , హై కోర్టు న్యాయమూర్తులు అభిప్రాయపడినట్లు కనిపించుచున్నది, ఎందుకనగా తండ్రిగా ఆ దస్తావేజుకు పార్టీగా వుండి , తనను తాను మినహాయించుకుంటూ మైనరు పక్షంలో మాత్రమే ఉమ్మడి ఆస్తి పొందాలను ఉద్దేశాన్ని చూపించారు. కానీ, న్యాయమూర్తుల ప్రకారం , 1935 లో కౌలు దస్తావేజును నాగన అమలు చేసిన వెంటనే , ఈ ఉద్దేశ్యం ముగిసిందని మరియు వివాదంలో వున్న ఆస్తిలో ఉమ్మడి యజమానిగా తన హక్కును బలంగా చెప్పడం , మరియు కొడుకు యొక్క ప్రతికూల స్వాధీనం ముగిసింది. ఈ అభిప్రాయంతో మేము అంగీకరించలేకపోతున్నాము.

తొలగింపు ఫలితంగా , ఒక సహభాగస్వామి యొక్క స్వాధీనము మరొక సహ భాగస్వామికి ప్రతికూలమౌతుందని, ఒకప్పుడు చెప్పబడింది. స్వాధీనత కోల్పోయిన సహభాగస్వామి యొక్క కేవలం తన ఉమ్మడి హక్కును ఖచ్చితంగా చెప్పిన , ప్రతికూల స్వాధీనమును కొనసాగుటను అడ్డుకొనదు. అతను నిజానికి మరియు ప్రభావవంతంగా, అతని సహభాగస్తుని ప్రత్యేక స్వాధీనమును, ఆస్తిలో తిరిగి ప్రవేశించడం లేక చేయగల్గినంత విధంగా స్వాధీనం తిరిగి పొందడంద్వారా , విడగొట్టవలెను. ప్రత్యేక ఆధీనంలోవున్న సహ భాగస్వామ్య వ్యక్తి తన యజమానియొక్క హక్కును అంగీకరిస్తే లేదా ఆస్తిపై అతని ప్రత్యేక స్వాధీనం నిలిపివేసినట్లయితే, ఇది సమయం కొనసాగుటనుకూడ తనిఖీ చేయవచ్చును. రికార్డులో ఉన్న సాక్ష్యాలలో, ఈ విషయాలేవీ ప్రస్తుత కేసులో రుజువుచేయబడినట్లు కనుపించుటలేదు. కౌలుదారుని అధీనంలో ఉన్నందున, భౌతిక స్వాధీనం లేదా ఆస్తిపై తిరిగి ప్రవేశించటం అనేది పూర్తిగా ప్రశ్నార్ధకం కాదు. ఈ కౌలు 1926 లో అమలు చేయబడిందనేది గుర్తించాలి, మరియు మావద్ద రెండు అద్దె రసీదులు వున్నాయి. అవి 1927 మరియు 1932 సంవత్సరాలవి , వీటిద్వారా, కౌలు దస్తావేజు షరతులకు లోబడి , తన పసి కుమారుడి తరపున అద్దెలు తీసుకున్నట్లుగా నాగన అంగీకరించాడు. 1934 లో అద్దెదావా కూడా మొదటి ప్రతివాదియొక్క సంరక్షకుని హోదాలో అతను తీసుకువచ్చాడు , దస్తావేజు ఎగ్జిబిట్ –డి–3 ద్వారా ఆ దావా లోని డిక్రీ విడుదల చేయబడింది మరియు అన్ని తదుపరి అద్దెలకు ఖచ్చితంగా ముందస్తుగా రశీదు ఇవ్వబడింది , మొత్తం 12 సంవత్సరాల కాలానికి అద్దె మొత్తం చెల్లించబడింది మరియు చెనబసవన తరపున స్వీకరించబడింది మరియు నాగన దానిలో ఎటువంటి భాగాన్ని స్వీకరించలేదు లేదా దానిపై ఎటువంటి దావా వేయలేదు. కౌలు మొత్తం వ్యవధిలో మరియు ఈ రోజు వరకు మైనరు ఆస్తి స్వాధీనం కల్గియున్నట్లు ఒప్పుకోబడింది మరియు అతని పక్షాన ఎటువంటి చర్య లేదా ప్రవర్తన పరిమిత వ్యవధిలోగా లేదా దాని తర్వాత కూడా సహభాగస్వామిగా అతని తండ్రిని ఒప్పుకున్నట్లు పరిగణించడానికి రుజువు చేయబడలేదు. మా

అభిప్రాయంలో, తన కొడుకు ద్వారా తననుతాను స్వాధీనం కోల్పోడానికి అనుమతించిన తండ్రి తర్వాత, తన యొక్క మరియు అతని కొడుకు యొక్క ఉమ్మడి ఆస్తిగా పరిగణించాలను ఉద్దేశ్యాన్ని ప్రదర్శించిన వాస్తవం కుమారునికి అనుకూలంగా ప్రతికూల స్వాధీనాన్ని నిరోధించలేము. స్వాధీనంలో ఎలాంటి మార్పులేకుండా , స్వాధీనం కోల్పోయిన వ్యక్తియొక్క మానసిక చర్య అక్రమణదారుని ప్రతికూల స్వాధీనతయొక్క కొనసాగింపును ప్రభావితం చేయదు.

తండ్రి తన కుమారుడి తరపున వ్యవహరించి తన స్వంత హక్కులను తిరిస్కరించడం ద్వారా , ఆస్తికి తన కుమారుడి ప్రత్యేక హక్కును నొక్కి చెప్పాడనేది బహుశా హైకోర్టు తీసుకున్న దృక్పథం , అతను అలా కావాలనుకుంటే , ఆ స్థానం నుండి తిరిగి రావాలనుకుంటే తండ్రి , ఆస్తి కొడుకు యొక్క ఒక్కడి ఆస్తే కాదని , అతనికి కూడా చెందుతుందని తాజా ప్రకటన చేస్తే ; ఈ తదుపరి చర్య మునుపటి చర్య యొక్క పరిణామాలను రద్దు చేస్తుంది , ఈ తార్కికం మనకు సరైనదిగా కనుపించదు. కౌలుకు సంబంధించి తండ్రి చర్యలు పూర్తిగా అతని కొడుకు యొక్క సంరక్షకుని హోదాలో వున్నాయి. చట్టం దృష్టిలో అవి కుమారుని చర్యలు , కానీ 1935 సంవత్సరంలో తనఖా సృష్టించడం అతని కొడుకు తరపున తండ్రి చర్య కాదు , కొడుకు యొక్క సహ యజమానిగా తనంత తాను వ్యక్తిగతంగా తీసుకున్న చర్య మరియు ఒకరి ప్రయోజనం మరొకరి వ్యతిరేకమైనవి. అటువంటి చర్యలు , తండ్రి ద్వారా కొడుకు నిర్వహించిన చర్యలుగా భావించలేము. సంరక్షకునిగా తండ్రి అటువంటి ప్రకటన చేయవచ్చునా అనేది తీవ్రంగా సందేహాస్పదమైనదే , సంరక్షకుని ఉద్దేశ్యంలో ఏదైనా మార్పును , సంరక్షకుని ద్వారా మాత్రమే మైనరును పూర్తిగా స్పష్టం చేయాలని మరియు , దానికి మైనరు మళ్ళీ సంరక్షకుని ద్వారా మాత్రమే ప్రతిస్పందించాలి. ఇటువంటి సందర్భాలలో , తన కొడుకుకు వ్యతిరేకంగా , తన స్వంత హక్కును దేనికైనా గట్టిగా చెప్పేముందు , తండ్రి తన సంరక్షకత్వాన్ని వదులుకోవడం సముచితమై వుండవచ్చును. కానీ ఈ ప్రశ్నలోనికి వెళ్లాల్సిన అవసరం మాకులేదు, ఎందుకంటే ఈ కేసులో, తండ్రిచే తనఖా పెట్టబడింది , మైనరు యొక్క సంరక్షకునిగా ఏమాత్రముకాదు. ఇది ఒక వ్యక్తి తన సహ భాగస్వామ్యదారునిచే తొలగించబడిన ప్రకటనకంటే ఎక్కువకాదు మరియు ఇంతకుముందు ప్రత్యేకించి చెప్పినట్లు , ఇందులో స్వాధీనంలో ఏ మార్పు లేదు కనుక , ఆక్రమణదారుని ప్రతికూల స్వాధీనం ప్రభావితంచేయదు. మా అభిప్రాయం ప్రకారం , హై కోర్టు న్యాయమూర్తులు తీసుకున్న అభిప్రాయం సరైనది కాదు మరియు సమర్ధనీయం కాదు. ఫలితంగా అప్పీలు అనుమతించబడుతుంది; హై కోర్టు తీర్పు మరియు డిక్రీ రద్దు చేయబడినవి మరియు జిల్లా జడ్జి యొక్క తీర్పులు పునరుద్ధరించబడినవి. అన్నీ కోర్టులలో తన ఖర్చులు కలిగివుండును.

అప్పీలు అనుమతించబడినది.